డీసీఎస్వో సస్పెన్షన్

మంచిర్యాల, మే 11 (నమస్తే తెలంగాణ ప్రతినిధి) : మంచిర్యాల జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి ఎండీ వాజిద్ ఆలీని సస్పెండ్ చేస్తూ ఆ శాఖ కమిషనర్ చౌహాన్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఏప్రిల్ 4 నుంచి 15వ తేదీ వరకు విధులకు గైర్హాజరు కావడం, ఏప్రిల్ 10న ప్యాడీ ప్రొక్యూర్మెంట్‌పై జిల్లా అధికారుల సమావేశానికి గైర్హాజరు కావడం, ఈ నెల 9న పెద్దపల్లి జిల్లాలో రైస్‌మిల్లులను విజిట్ చేయడానికి వెళ్తున్నానని చెప్పి హైదరాబాద్‌కు వెళ్లడం, 9, 10 తేదీల్లో పెద్దపల్లి మిల్లులను సందర్శించినట్లు చెప్పి ఏ మిల్లుకు వెళ్లారో చెప్పకపోవడం, శనివారం కలెక్టర్ సీసీ ఫోన్ చేసి ఎక్కడున్నారో లైవ్ లొకేషన్ పంపమంటే పట్టించుకోకపోవడంవంటి కారణాల నేపథ్యంలో ఆయనను సస్పెన్షన్ చేసినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. సస్పెన్షన్‌లో ఉన్నంత కాలం ఆయన అనుమతి లేకుండా జిల్లా కేంద్రాన్ని వదిలి వెళ్లరాదని, సగం జీతమే ఇస్తున్నట్లు ఆదేశాల్లో వెల్లడించారు.

హాస్టల్ స్థలం కబ్జాపై ఫిర్యాదు

తాండూర్, మే 11 : మండలంలోని ఎస్సీ బాలుర వసతి గృహ స్థలం కబ్జాపై అధికారులు శనివారం పోలీస్ స్టేషన్‌లో, తహసీల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. హాస్టల్ ప్రాంగణాన్ని ఆనుకొని ఉన్న వారు హాస్టల్ స్థలం కబ్జాచేసి ఇంటి నిర్మాణం, ప్రహరీగోడ నిర్మించారు. ఈ విషయం తెలుసుకున్న ఏఎస్ డబ్ల్యూవో రవీందర్ గౌడ్, హాస్టల్ వార్డెన్ మల్లేశ్ హాస్టల్‌ను పరిశీలించారు. తాండూర్ పోలీస్ స్టేషన్, తహసీల్ కార్యాలయంలో ,తాండూరు గ్రామపంచాయతీ కార్యాలయాల్లో సైతం ఫిర్యా దు చేసినట్లు రవీందర్ గౌడ్ తెలిపారు. ఎన్నికల తర్వాత విచారణ చేపడతామని తహసీల్దార్ తెలిపినట్లు అధికారులు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

లక్షెట్టిపేట,మే11: పట్టణంలోని ఊత్కూర్ చౌరస్తాలో శుక్రవారం రాత్రి రెండు బైకులు ఢీకొన్న ప్రమాదంలో గాంధీనగర్‌కు చెందిన ఎలగందుల చంద్రమౌళి(58) అనే వ్యాపారి మృతి చెందినట్లు పట్టణ ఎస్సై చంద్రకుమార్ శనివారం తెలిపాడు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం స్కూటీ నడుపుతూ రోడ్డు దాటుతుండగా ఎదురుగా మంచిర్యాల వైపు వస్తున్న రాయల్ ఎన్‌ఫీల్డ్ బైక్ ఢీకొట్టడంతో తీవ్రగాయాలయ్యాయి. మంచిర్యాలలోని దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. చంద్రమౌళికి భార్య నలుగురు పిల్లలు ఉన్నారని పెద్ద కొడుకు సంతోష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నాడు. రా యల్ ఎన్‌ఫీల్డ్ బైక్ నడుపుతున్న ప్రశాంత్‌కు గాయాలవగా హైదరాబాద్‌లో చికిత్స పొందుతున్నాడు.

ఎంసీహెచ్ ఎదుట ఆందోళన

మంచిర్యాల ఏసీసీ, మే 11: పసికందు మృతి కారణం ఎంసీహెచ్ వైద్యుల నిర్లక్ష్యమే కారణమంటూ కుటుంబసభ్యులు శుక్రవారం రాత్రి ఆందోళన చేశారు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా తిర్యాని మండలం గంభీరావుపేటకు చెంది న జుల్ల దివ్యకు పురిటినొప్పులు రావడంతో బుధవారం అక్కడి ప్రభుత్వ దవాఖానకు, అక్కడి నుంచి మంచిర్యాలలోని ఎంసీహెచ్‌కు తీసుకువచ్చారు. రాత్రి పదిన్నర గంటల అనంతరం నార్మల్ డెలివరీకి వైద్యులు ప్రయత్నించారు. అనంతరం చిన్న, పెద్ద రెండు ఆపరేషన్లు చేసి డెలివరీ చేసినట్లు తెలిపారు. పాప ఉమ్మనీరు మింగిందని వెంటనే కరీంనగర్‌కు తీసుకువెళ్లాలని వైద్యులు తెలిపారు. కరీంనగర్‌కు వెళ్లి రెండు రోజుల పాటు చికిత్స అందించారు. శుక్రవారం పాపలో కదలిక లేకపోవడంతో మృతి చెందిందని వైద్యులు తెలిపారు. పాప మృతికి ఎంసీహెచ్ వైద్యులే కారణమంటూ, సరైన సమయంలో డెలివరీ చేసి ఉంటే శిశువు బతికి ఉండేదని కుటుంబ సభ్యులు ఆసుపత్రి ఎదుట ఆందోళనకు దిగారు. వైద్యులను నిలదీయగా కేసు పెట్టుకోండి అంటూ నిర్లక్ష్యంగా సమాధానం చెప్పారని తెలిపారు. పోలీసులు నచ్చజెప్పడంతో ఆందోళన విరమించారు. ఎంసీహెచ్‌లో డబ్బులు వసూలు చేస్తున్నారని గర్భిణులు, బాలింతలు, బంధువులు ఆరోపిస్తున్నారు.

నర్సుల దినోత్సవం

మంచిర్యాల ఏసీసీ, మే 11: ఫ్లోరెన్స్ నైటింగేల్ పుట్టినరోజు పురస్కరించుకొని శనివారం మంచిర్యాల ప్రభుత్వ దవాఖానలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జీజీహెచ్ నర్సింగ్ సూపరింటెండెంట్ మేరీ సుకన్య, ఎంసీహెచ్ నర్సింగ్ సూపరిండెంటెండ్ ఉమామహేశ్వరి, హెడ్‌నర్సు మేకల పద్మ, సీనియర్ నర్సింగ్ ఆఫీసర్ అరుణ విరోనిక, సీనియర్ నర్సింగ్ ఆఫీసర్ అపరంజి, ఏఎన్ఎం ఐఆర్‌సీఎస్ బ్లడ్ బ్యాంక్ మల్లీశ్వరి, సీనియర్ నర్సులు సంధ్య, నక్క రేఖను శాలువాలతో సత్కరించే మోమెంటులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంసీహెచ్ ఆర్ఎంవో భీష్మ, ప్రొఫెసర్ డా.వేదవ్యాస్, రెడ్ క్రాస్ జిల్లా కార్యదర్శి చందూరు మహేందర్, సభ్యులు సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్కే-8డిస్పెన్సరీలో..

శ్రీరాంపూర్, మే 11: శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కే-8 డిస్పెన్సరీలో అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని శనివారం నిర్వహించారు. కేక్ కట్ చేసి నర్సులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో జీఎం సంజీవరెడ్డి, ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి బాజీసైదా, ఎస్వోటూజీఎం పురుషోత్తంరెడ్డి, ఏజీఎం ఫైనాన్స్ మురళీధర్, డీజీఎం పర్సనల్ అరవిందరావు, వైద్యులు, అధికారులు పాల్గొన్నారు.

మందమర్రి : బీఎస్పీ నాయకురాలు వినోదను పార్టీలోకి ఆహ్వానిస్తున్న జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్

మందమర్రిలో నమూనా ఈవీఎంతో బీఆర్‌ఎస్ నాయకుల ప్రచారం

తాండూర్: ఎంపీపీ ప్రణయ్, నాయకుల ప్రచారం

కాసిపేట : ప్రచారం చేస్తున్న నాయకులు

కాంగ్రెస్‌కు ఓటేస్తే పథకాలన్నీ ఆగుతాయి

- మరోసారి మోసపోవద్దు
- మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు
- ఎంపీగా కొప్పుల ఈశ్వర్‌నే గెలిపించాలి
- బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య

మంచిర్యాలటౌన్ : మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు

వేమనపల్లిలో ప్రచారం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య

మంచిర్యాలటౌన్, మే 11: పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే వారిచ్చిన హామీలతో పాటు ఇవ్వాల్సిన పథకాలన్నీ ఆగిపోతాయని మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు అన్నారు. శనివారం మంచిర్యాలలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీఆర్‌ఎస్ నాయకులతో కలిసి మాట్లాడారు. కేసీఆర్ నాయకత్వంలో ఎన్నికల సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించిన నేపథ్యంలో పెద్ద ఎత్తున ప్రజా స్పందన వచ్చిందని, ఈ ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌కు అత్యధిక సీట్లు వస్తాయన్న నమ్మకం ఉందని అన్నారు. సీఎం కేసీఆర్ హయాంలో ఉన్నప్పుడు అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగిందని, నిరంతరం విద్యుత్ సరఫరా, వ్యవసాయానికి ఉచిత కరెంటు, రైతుబంధు, రైతుబీమా, కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్, ఆసరా పింఛన్లు, తాగునీరు, సాగునీరు అందించిన ఘనత బీఆర్‌ఎస్ ప్రభుత్వానిదేనని అన్నారు. కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఐదు నెలల కాలంలోనే అన్ని రంగాల్లో విఫలమైందన్నారు. ఆరు గ్యారెంటీలను అమలు చేయకపోవడంపై కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందని అన్నారు. మేడిగడ్డను మరమ్మతులు చేస్తే గోదావరి నిండుకుండలా ఉండేదన్నారు. తెలంగాణను దేశానికే దిక్సూచిలా నిలిపిన వ్యక్తి కేసీఆర్ అని , అలాంటి వ్యక్తిపై ఇష్టంవచ్చినట్లు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతుంటే ప్రజలు తట్టుకోలేక పోతున్నారన్నారు. గతంలో తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో మంజూరైన పనులు కొనసాగుతున్నాయని, మున్సిపాలిటీల్లో మంజూరైన పనులను రద్దుచేసి తమకు అనుకూలమైన ప్రాంతాల్లో పనులు చేస్తున్నారని అన్నారు. మంచిర్యాల ప్రజల చిరకాల కోరిక అయిన అంతర్గాం వంతెనను ఇక్కడి ఎమ్మెల్యే వద్దంటున్నాడని, ఆయనకు ప్రజల నాడి పట్టదా అని ప్రశ్నించారు. ఇప్పటికే నిధులు మంజూరై. టెండరు ప్రక్రియ పూర్తిచేసుకుని, టెస్టింగ్ పనులు పూర్తయి, ఒకపక్క భూసేకరణ కూడాపూర్తయి ఉన్న బ్రిడ్జిని రద్దుచేయాలనుకోవడం అవివేకమని అన్నారు. ఈ సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్మన్ పెటం రాజయ్య, బీఆర్‌ఎస్ నాయకులు గాదెసత్యం, అంకం నరేశ్, రవీందర్ రెడ్డి, సుంకరి రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

మంచిర్యాలలో భారీ బైక్‌ర్యాలీలో బీఆర్‌ఎస్ శ్రేణులు

చివరి రోజు బైక్ ర్యాలీ హోరు..

బీఆర్‌ఎస్ పెద్దపల్లి పార్లమెంటు అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను గెలిపించాలని కోరుతూ చివరి రోజు ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం మంచిర్యాలలో బీఆర్‌ఎస్ శ్రేణులు బైక్‌ర్యాలీ నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు ఆధ్వర్యంలో చేపట్టిన ఈ ర్యాలీ ఐబీ చౌరస్తానుంచి ఓవర్‌బ్రిడ్జి మీదుగా కొనసాగింది. అదానీ బొగ్గును కొనుగోలు చేసేందుకు సింగరేణిని ప్రైవేటు పరం చేసే కుట్రలు జరుగుతున్నాయని, అందుకు ప్రధాని మోదీ, సీఎం రేవంత్‌రెడ్డి చేతులు కలిపారని విమర్శించారు. ఈ రెండు పార్టీలకు ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌స్ నాయకులు విజిత్‌రావు, గాదెసత్యం, అంకం నరేశ్, గోగుల రవీందర్‌రెడ్డి, సుంకరి రమేశ్, పెంట ప్రదీప్, రమేశ్‌యాదవ్, తోట తిరుపతి, వెంకటసాయి, మల్లేశ్, తదితరులు పాల్గొన్నారు.

నస్పూర్‌లో..

సీసీసీ నస్పూర్, మే 11: నస్పూర్ మున్సిపాలిటీలో 10వ వార్డు వినూత్నకాలనీలో మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు స్థానిక కార్యకర్తలతో కలిసి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గర్శె భీమయ్య, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ అభ్యర్థిని గెలిపించాలి : దుర్గం చిన్నయ్య

వేమనపల్లి, మే 11 : బీఆర్‌ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌కు మద్దతుగా కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అన్నారు. శనివారం వేమనపల్లిలో ప్రచారం చేశారు. బీఆర్‌ఎస్ హయాంలోనే అన్ని వర్గాల ప్రజల సంక్షేమం సాధ్యమైందన్నారు. ఎన్నికల్లో కొప్పుల ఈశ్వర్‌ను గెలిపిస్తే పెద్దపల్లి పార్లమెంట్ అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలిచ్చి అధికారంలోకి వచ్చిందన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచు కుబిడె మధుకర్, మాజీ ఎంపీపీ కుర్రు వెంకటేశం, సింగిల్ విండో చైర్మన్ కుబిడె వెంకటేశ్, లక్ష్మీనారాయణ, తలండి భీమయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తెలంగాణకు బీఆర్‌ఎస్సే శ్రీరామ రక్ష

తాండూర్, మే 11 : తెలంగాణకు బీఆర్‌ఎస్సే శ్రీరామ రక్ష, కేసీఆర్‌తోనే అభివృద్ధి, సంక్షేమం జరిగింది అంటూ ఎంపీపీ పూసాల ప్రణయ్‌కుమార్, జడ్పీటీసీ సాలిగామ బానయ్య, బోయపల్లి ఎంపీటీసీ, బుగ్గ దేవస్థానం చైర్ పర్సన్ మాసాడి శ్రీదేవి, బీఆర్‌ఎస్ నాయకులు అన్నారు. కాసిపేట, తాండూర్, ద్వారాకాపూర్, బోయపల్లి, చౌటపల్లి, అచ్చలాపూర్, రేచిని, మాదారంతో పాటు పలు గ్రామాల్లో ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీల వద్దకు వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో గొర్లపెల్లి విజయ్, తిరుపతి, వెంకటేశ్, సంతోష్, అక్షయ్, మణికంఠ, బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాసిపేటలో..

కాసిపేట, మే 11 : కాసిపేట మండలంలోని పెద్దనపల్లిలో ఇంటింటా ప్రచారంలో జడ్పీటీసీ పల్లె చంద్రయ్య, ఎంపీటీసీలు కొండబత్తుల రాంచందర్, గ్రామ అధ్యక్షుడు వెల్తి శ్రావణ్, సీనియర్ నాయకులు చింతల భీమయ్య, యూత్ అధ్యక్షుడు వంశీ, రెడ్డి కనకయ్య, జీదుల కనకయ్య, ఎల్లయ్య, తిరుమల చారి, బచ్చన మనోహర, సరోజన తదితరులు పాల్గొన్నారు. ముత్యంపల్లిలో ఉపాధి హామీ పనుల వద్ద కూలీలకు బీఆర్‌ఎస్ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆడె బాదు, మాజీ ఉప సర్పంచ్ బోయిని తిరుపతి, బీఆర్‌ఎస్ కార్యదర్శి మోటూరి వేణు, నాయకులు బోయిని సాయి కుమార్, బోయిని అంజన్, సోనేరావు, సోము పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరిన బీఎస్పీ జిల్లా మహిళా కన్వీనర్

మందమర్రి, మే 11: బీఎస్పీ మంచిర్యాల జిల్లా మహిళా కన్వీనర్ బొడ్డు వినోద బీఆర్‌ఎస్‌లో చేరారు. గతంలో బీఆర్‌ఎస్ నుంచి బీఎస్పీలో చేరిన వినోద తిరిగి సొంత గూటికి చేరుకున్నారు. శనివారం క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని నివాసంలో చెన్నూర్ మాజీ ఎమ్మెల్యే, మాజీ విప్, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్ వినోదను పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు ఎంవీ.గుణ, రాంవేణు, మద్ది శంకర్, కనకం రవీందర్, ఏల్పుల కిరణ్, రమాదేవి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

మోసపూరిత కాంగ్రెస్‌కు గుణ పాఠం చెప్పాలి.

మందమర్రి, మే 11 : మోసపూరిత వాగ్దానాలతో గద్దెనెక్కి వంచించిన కాంగ్రెస్‌కు పార్లమెంట్ ఎన్నికలలో తగిన గుణ పాఠం చెప్పాలని బీఆర్‌ఎస్ నాయకులు ప్రజలను కోరారు. చెన్నూర్‌లో కేటీఆర్‌ఎస్ రోడ్ షోకు తరలివెళ్లే ముందు ఆయా కాలనీల్లో బీఆర్‌ఎస్ నాయకులు, మహిళా నాయకులు నమూనా ఈవీఎంలతో ప్రచారం చేశారు.

కేటీఆర్ సభకు తరలిన బీఆర్‌ఎస్ శ్రేణులు

రామకృష్ణాపూర్, మే 12: చెన్నూర్‌లో కేటీఆర్ ప్రచార సభకు క్యాతనపల్లి పట్టణ అధ్యక్షుడు కంభగోని సుదర్శన్‌గౌడ్, వార్డు కౌలర్లు పోగుల మల్లయ్య, రేవెల్లి ఓదెలు, జిలకర మహేశ్, అలుగుల శ్రీలత సత్తయ్య, పారిపెల్లి తిరుపతి, గడ్డం సంపత్ గౌడ్, జాడి శ్రీనివాస్, గడ్డం విజయలక్ష్మి రాజు, రామిడి ఉమాదేవి కుమార్, ఎల్లబెల్లి గంటాలమ్మ మూర్తి, బీ అనిల్‌రావు, పార్వతి విజయ, వార్డు ఇన్‌చార్జిలు, నాయకులు, తదితరులు తరలివెళ్లారు.

మందమర్రి మండలంలో..

మందమర్రి రూరల్, మే11: చెన్నూర్‌లో మాజీ మంత్రి కేటీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు శనివారం మండలంలోని కార్యకర్తలు, నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలివెళ్లారు.

మందమర్రి రూరల్ : కేటీఆర్ సభకు బయలుదేరిన ఆదిల్ పేట్ గ్రామ ప్రజలు

రామకృష్ణాపూర్ నుంచి తరలివెళ్తున్న నాయకులు

ఆదిలాబాద్ ఎంపీగా ఆత్రం సక్కును గెలిపించాలి

- చివరి రోజు జోరుగా ప్రచారం
- ఆదిలాబాద్ ఎమ్మెల్సీ దండే విఠల్

సిర్పూర్(టీ), మే 11 : ఆదిలాబాద్ ఎంపీగా ఆత్రం సక్కును గెలిపించాలని శనివారం ఆదిలాబాద్ ఎమ్మెల్సీ దండే విఠల్ ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు సిర్పూర్(టీ) మండలకేంద్రంలో ఇంటింటా ప్రచారం చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు ఎల్ములే కిశోర్, అస్లాం, నర్గేవార్ రాజు, తరుణ్, లక్ష్మణ్, ఫహాద్ తదితరులు పాల్గొన్నారు.

భూక్యా జాన్సన్‌నాయక్ ప్రచారం..

జన్నారం, మే 11 : ఆదిలాబాద్ ఎంపీగా అభ్యర్థి ఆత్రం సక్కును మెజార్టీతో గెలిపించాలని, మోసపూరిత హామీలిచ్చిన కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలని కోరుతూ మండలంలోని హాస్టల్ తండా, బంగారు తండా, కవ్వాల్, పొనకల్, రాంపూర్ గ్రామాల్లో ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి బీఆర్‌ఎస్ ఖానాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి భూక్యా జాన్సన్‌నాయక్ ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ ఎర్ర చంద్రశేఖర్, కో ఆప్షన్ సభ్యుడు మున్వర్ అలీ ఖాన్, జిల్లా అధికార ప్రతినిధి భరత్‌కుమార్, ఫజల్‌ఖాన్, మాజీ సర్పంచ్ జక్కు భూమేశ్, వైస్ ఎంపీపీ సుతారి వినయ్, సులువ జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

ఆసిఫాబాద్ టౌన్‌లో..

ఆసిఫాబాద్ టౌన్, మే 11 : మండలంలోని చిర్రకుంటలో ప్రచార కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు అహ్మద్, ఉద్యమ గాయకుడు ఇర్ఫాన్, నాయకులు నిసార్, చిలువేరు వెంకన్న, తారిక్, సాజిద్, అమర్ బిన్ అహ్మద్, ఇస్లాం, రవి, అహ్మద్, కార్తీక్, శైలేందర్, సుప్రజ, ఉమ, లలిత, రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

వాంకిడిలో..

వాంకిడి,మే 10: వాంకిడిలో శివ కేశవ్ నగర్,లక్ష్మీ నగర్, కేబీనగర్, అబేద్కర్ నగర్‌లో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో వాంకిడి జడ్పీటీసీ, పార్టీ మండల అధ్యక్షుడు అజయ్‌కుమార్, బండే తుకారాం, అశోక్ మహుల్కర్,రాకేశ్, కమలాకర్,అశుతోష్, సంతోష్, రఘునాథ్ తదితరులు పాల్గొన్నారు.

జన్నారం : కూలీలతో మాట్లాడుతున్న భూక్యా జాన్సన్‌నాయక్

సిర్పూర్(టీ)లో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్సీ దండే విఠల్

బెజ్జూర్ : మర్తిడిలో ప్రచార ర్యాలీ..

చివరి రోజు... ప్రచార జోరు

బెజ్జూర్, మే 11 : అసెంబ్లీ ఎన్నికల ప్రచారం శనివారంతో ముగిసింది. ఈ నేపథ్యంలో చివరి రోజున బీఆర్‌ఎస్ నాయకులు ఆత్రం సక్కు గెలుపుకోసం గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ పంద్రం పుష్పలత, మాజీ ఎంపీటీసీ నాయిని భాగ్య, నాయకులు ఖాజా సమీయుద్దీన్, సామల రాజన్న, రంగు సురేశ్ గౌడ్, మెర్గు రమేశ్, మెర్గు మహేశ్, రౌతు లచ్చన్న, షణ్ముఖ, తేలి రాజేశ్, డబ్బ ప్రకాశ్ పాల్గొన్నారు.

ఆత్రం సక్కును గెలిపించాలి

రెబ్బెన, మే 11 : ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కును భారీ మెజార్టీతో గెలిపించాలని మండలంలోని పలు గ్రామాల్లో శనివారం బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు పోటు శ్రీధర్ రెడ్డి విస్తృత ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జుమ్మిడి సౌందర్య, పీఏసీఎస్ చైర్మన్ కార్నాథం సంజీవ్‌కుమార్, వైస్ ఎంపీపీ గజ్జల సత్యనారాయణ, పీఏసీఎస్ వైస్ చైర్మన్ రంగు మహేశ్ గౌడ్, బీఆర్‌ఎస్ జిల్లా మహిళ ప్రధాన కార్యదర్శి కుందారపు శంకరమ్మ, మహిళ మండలాధ్యక్షురాలు అన్నపూర్ణ అరుణ, కో ఆప్షన్‌మెంబర్ జౌరొద్దీన్, మాజీ జడ్పీటీసీ అజ్మీరా బాబురావు ఉన్నారు.

భారీ మెజార్టీతో గెలిపించాలి

కెరమెరి, మే 11: మండలంలోని ఆయా గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

ఆసిఫాబాద్ టౌన్ : చిర్రకుంటలో ఇంటింటా ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

వాంకిడిలో..

కెరమెరి మండల కేంద్రంలో..

రెబ్బెన : గోలేటిలో బైక్ ర్యాలీ తీస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

ఈవీఎంల పంపిణీలో అప్రమత్తంగా ఉండాలి

నస్పూర్, మే 11 : ఈ నెల 13న పార్లమెంట్ ఎన్నికల కోసం ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల పంపిణీ పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలను ఆర్డీవో రాములుతో కలిసి పరిశీలించారు. జిల్లాలోని చెన్నూరు, బెల్లంపల్లి, మంచిర్యాల అసెంబ్లీ సెగ్మెంట్లలో 741 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసి సరిపడా ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను కేటాయించడంతో పాటు భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు అదనంగా ఈవీఎంలను కేటాయించినట్లు తెలిపారు. వాటి పంపిణీ, తరలించేందుకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

మూడవ విడుత ర్యాండమైజేషన్ పూర్తి

మంచిర్యాల, చెన్నూరు, బెల్లంపల్లి సెగ్మెంట్లలో పోలింగ్ సిబ్బంది మూడవ విడుత ర్యాండమైజేషన్ పూర్తి చేసినట్లు కలెక్టర్ బదావత్ సంతోష్ తెలిపారు. కలెక్టరేట్ పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకులు రావేశ్ గుప్తా, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొనగా పోలింగ్ సిబ్బంది మూడవ ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీఈవో యాదయ్య, ఎన్నికల తహసీల్దార్ శ్రీనివాస్, కలెక్టరేట్ పరిపాలన అధికారి, పిన్న రాజేశ్వర్,ఈడిస్ట్రిక్ మేనేజర్ సునీల్, ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

గులాబీ జెండా ఎగరేస్తాం

- ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవలక్ష్మి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోవ లక్ష్మి

ఆసిఫాబాద్ టౌన్, మే 11: రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో గులాబీ జెండాను ఎగరేస్తామని ఎమ్మెల్యే కోవలక్ష్మి ధీమా వ్యక్తం చేశారు. శనివారం తన నివాసం లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థి ఆత్రం సక్కు గెలుపు ఖాయం అయిందన్నారు. రాష్ట్రంలో పది సంవత్సరాల పాటు సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధి, సంక్షేమానికి ప్రజలు ఇప్పటికి మద్దతు ఇస్తున్నారన్నారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే పార్లమెంట్ బీఆర్‌ఎస్ ఎంపీలు గళమెత్తాల్సిన అవసరం ఉందన్నారు. బీఆర్‌ఎస్ పార్టీకి ఉన్న ఆదరణ చూసి కాంగ్రెస్ కంగారు పడుతుందన్నారు. బీజేపీ పార్టీ పూర్తిగా మతతత్వ పార్టీగా పేరుగాంచిందని ఎద్దేవా చేశారు. ఈ సమావేశంలో సింగిల్ విండో చైర్మన్ అల్విన్ హైమద్, పార్టీ మండల అధ్యక్షుడు రవీందర్, ప్రధాన కార్యదర్శి సలాం, నాయకులు భీమేశ్ , రవి, సుగుణాకర్, అశోక్, బలరాం తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కును వినియోగించుకోవాలి

5కే రన్‌ను ప్రారంభిస్తున్న అదనపు కలెక్టర్ మోతీలాల్

నస్పూర్, మే 11 : ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ మోతీలాల్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఐబీ చౌరస్తా నుంచి డీఆర్డీవో కిషన్ ఆధ్వర్యంలో ఓటరు చైతన్యంపై చేపట్టిన 5కే రన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమాధికారి చిన్నయ్య, జిల్లా గిరిజనాభివృద్ధి అధికారి గంగారాం, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ దుర్గా ప్రసాద్, ల్యాండ్ సర్వే ఏడీ శ్రీనివాస్, పోటు రవీందర్‌రెడ్డి, రమేష్, మున్సిపల్ కమిషనర్‌లు మారుతి ప్రసాద్, సతీశ్, అధికారులు పాల్గొన్నారు.

సింగరేణి

కేసీఆర్‌కు కార్మికులు అండగా ఉండాలి

- బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్

శ్రీరాంపూర్ ఓసీపీలో కార్మికులతో మాట్లాడుతున్న కొప్పుల ఈశ్వర్

సీసీసీ నస్పూర్, మే 11: పార్లమెంట్ ఎన్నికల్లో సింగరేణి కార్మికులు బీఆర్‌ఎస్ పార్టీకి ఓటు వేసి కేసీఆర్‌కు అండగా నిలవాలని ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం శ్రీరాంపూర్ ఓపెన్‌కాస్ట్‌లో ఆయన మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు, టీబీజీకేఎస్, బీఆర్‌ఎస్ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ గనులపై ప్రచారం సందర్భంగా కార్మికుల నుంచి మంచి స్పందన లభించిందన్నారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ సింగరేణి కార్మికులకు అనేక హక్కులు కల్పించారని వివరించారు. ప్రజలకు అనేక హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. మంచిర్యాల జిల్లా ప్రజలంతా కోటీశ్వరుడైనా కాంగ్రెస్ అభ్యర్థికి గుణపాఠం చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో నడిపెల్లి ట్రస్ట్ చైర్మన్ విజిత్‌రావు, పట్టణ పార్టీ అధ్యక్షుడు అక్కూరి సుబ్బయ్య, కార్యదర్శి మేరుగు పవన్‌కుమార్, కౌన్సిలర్లు వంగ తిరుపతి, బేర సత్యనారాయణ, టీబీజీకేఎస్ నాయకులు కేతిరెడ్డి సురేందర్‌రెడ్డి, పెట్టం లక్ష్మణ్, బండి రమేశ్, పానుగంటి సత్తయ్య, పొగాకు రమేశ్, అన్వేష్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి, సుధాకర్, జక్కుల రాజేశం, గుంట జగ్గయ్య, తదితరులు పాల్గొన్నారు.

రక్షణతో కూడిన ఉత్పత్తే లక్ష్యం

సీఎండీ బలరాం

క్వారీని పరిశీలిస్తున్న సీఎండీ బలరాం

సీసీసీ నస్పూర్, మే 11: రక్షణతో కూడిన ఉత్పత్తి, ఉత్పాదకతే సింగరేణి లక్ష్యమని సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరాం పేర్కొన్నారు. శనివారం ఆయన శ్రీరాంపూర్ జీఎం సంజీవరెడ్డితో కలిసి ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్ట్‌ను సందర్శించారు. ఓబీ వెలికితీత పనులు, చేస్తున్న బొగ్గు ఉత్పత్తి, రక్షణ కోసం తీసుకుంటున్న చర్యలు, తదితర అంశాలను అధికారులను, ఓబీ కాంట్రాక్ట్ కంపెనీల ప్రతినిధులను వివరాలు అడిగితెలుసుకున్నారు. వర్షాకాలాన్ని దృష్టిలో క్వారీల్లో నీరు నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. వేసవిలో ఉద్యోగులకు తగినన్ని ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండేవిధంగా చూసుకోవాలన్నారు. ఉపరితల గని విస్తీర్ణం కోసం 162.45 హెక్టార్ల అటవీ భూమి స్వాధీనం ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటూజీఎం పురుషోత్తంరెడ్డి, ప్రాజెక్ట్ ఆఫీసర్ టీ శ్రీనివాస్, ఇన్‌చార్జి మేనేజర్ శ్రీనివాస్, సర్వే అధికారి సంపత్, తదితరులు పాల్గొన్నారు.

భువమ్మ తల్లి ఆలయంలో పూజలు

పూజలు చేస్తున్న ఎమ్మెల్యే కోవ లక్ష్మి, ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కు

రెబ్బెన, మే 11: మండలంలోని పుంజుమేరగూడ గ్రామంలో కొలువైన శ్రీ భువమ్మ తల్లి ఆలయంలో శనివారం ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి, ఆదిలాబాద్ బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కు, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకురాలు మర్సుకోల సరస్వతీ పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకుడు వినోద్‌జైస్వాల్, తదితరులున్నారు.

సత్యదేవుడికి జైళ్ల శాఖ ఐజీ పూజలు

దండేపల్లి, మే11: దండేపల్లి మండలంలోని గూడెం శ్రీసత్యనారాయణ స్వామి ఆలయంలోని సత్యదేవున్ని జైళ్ల శాఖ ఐజి ఎర్రంశెట్టి రాజేష్(హైదరాబాద్) శనివారం దర్శించుకున్నారు. సత్యనారాయణస్వామి వ్రతం ఆచరించారు. ఈ కార్యక్రమంలో ఈవో సంకటాల శ్రీనివాస్,అర్చకులు, సిబ్బంది ఉన్నారు.

పోలింగ్ కేంద్రంలో సౌకర్యాలు కల్పించాలి

కెరమెరి, మే 11: ప్రతి పోలింగ్ కేంద్రంలో సౌకర్యాలు కల్పించాలని జిల్లా పంచాయతీ అధికారి భిక్షపతి గౌడ్ అన్నారు. శనివారం మండలంలోని కెస్లాగూడ, కెరమెరి, మోడి గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో మహ్మద్ అమ్జద్, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ ప్రక్రియ సజావుగా నిర్వహించాలి

- రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్

మంచిర్యాల ఏసీసీ, మే 11:పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ సజావుగా సాగేలా బాధ్యతగా వ్యవహరించాలని రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ అన్నారు. శనివారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఎంకన్వెన్షన్ హాలులో ఈ నెల 13న పోలింగ్ సందర్భంగా సిబ్బందికి పలు సూచనలు చేసేందుకు సమావేశం నిర్వహించారు. మంచిర్యాల డీసీపీ అశోక్‌కుమార్‌తో కలిసి సీపీ మాట్లాడారు. పోలింగ్ స్టేషన్ల వద్ద ప్రజలకు 100 మీటర్ల పరిధిలో గూమికూడకుండా, ప్రజలు క్యూలైన్లను పాటించేలా చూడాలన్నారు. అనుమానితులు ఉన్నా, ఓటర్లను ప్రలోభపెట్టే విధంగా ప్రవర్తించినా అదుపులోకి తీసుకొని ఉన్నతాధికారులకు తెలుపాలన్నారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల ఏసీపీ ప్రకాశ్, మంచిర్యాల పట్టణ సీఐ బన్సీలాల్, రూరల్ సీఐ అశోక్ కుమార్, లక్షెట్టిపేట్ సీఐ నరేందర్, ఎస్సైలు, రూట్ మొబైల్స్ ఇన్‌చార్జి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వాహణకు సర్వం సిద్ధం

పార్లమెంట్ ఎన్నికలకు నిర్వహణలకు సర్వం సిద్ధమైనట్లు రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ అన్నారు. శనివారం కమిషనరేట్ లో పార్లమెంట్ ఎన్నికలపై మీడియాకు వర్క్‌షాప్ విత్ మీడియా పర్సనల్ కార్యక్రమం నిర్వహించారు. సీపీ మాట్లాడుతూ ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే వస్తువులను సరఫరా చేయకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

ఇప్పటివరకు జప్తు చేసిన వాటి వివరాలు...

రూ. 1,79,23,892ల నగదు, రూ 81,02,691 విలువ గల 1042 గ్రాముల బంగారం, 6.734 కిలోల వెండి, లక్షలాది రూపాయల గంజాయి, మద్యం, నాటు సారా సామగ్రిని స్వాధీనం చేసుకొని 671కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఇంటర్ స్టేట్ చెక్ పోస్ట్ లు 1, ఇంటర్ డిస్ట్రిక్ట్ చెక్ పోస్టులు 11, ఎస్ఎస్‌టీ టీమ్స్ 16, ఎఫ్ఎస్‌టీ 17 బృందాలను ఏర్పాటు చేశామన్నారు. లైసెన్స్‌డ్ ఆయుధాలను డిపాజిట్ చేయించామన్నారు.